# సంఖ్యా కాండము 19వ అధ్యాయము

## పాపపరిహారార్థజలము

1 యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 2- యెహోవా ఆజ్ఞాపించిన ధర్మశాస్త్ర విధియేదనగా, ఇశ్రాయేలీయులు
కళంకములేనిదియు మచ్చలేనిదియు ఎప్పుడును కాడి మోయనిదియునైన యెఱ్ఱని పెయ్యను నీయొద్దకు తీసికొని రావలెనని వారితో
చెప్పుము. 3 మీరు యాజకుడైన ఎలియాజరుకు దానిని అప్పగింపవలెను. ఒకడు పాళెము వెలుపలికి దాని తోలుకొనిపోయి అతని
యెదుట దానిని వధింపవలెను. 4 యాజకుడైన ఎలియాజరు దాని రక్తములోనిది కొంచెము వ్రేలితో తీసి ప్రత్యక్షపు గుడారము ఎదుట
ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెను; 5 అతని కన్నుల ఎదుట ఒకడు ఆ పెయ్యను, దహింపవలెను. దాని చర్మమును
మాంసమును రక్తమును పేడయును దహింపవలెను. 6 మరియు ఆ యాజకుడు దేవదారు కఱ్ఱను హిస్సోపును రక్తవర్ణపునూలును
తీసికొని, ఆ పెయ్యను కాల్చుచున్న అగ్నిలో వాటిని వేయవలెను. 7 అప్పుడు ఆ యాజకుడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో శిరస్స్నానము
చేసిన తరువాత పాళెములో ప్రవేశించి సాయంకాలము వరకు అపవిత్రుడైయుండును. 8 దాని దహించినవాడు నీళ్లతో తన బట్టలు
ఉదుకుకొని నీళ్లతో శిరస్స్నానము చేసి సాయంకాలమువరకు అపవిత్రుడైయుండును. 9 మరియు పవిత్రుడైన యొకడు ఆ పెయ్య యొక్క
భస్మమును పోగుచేసి పాళెము వెలుపటను పవిత్రస్థలమందు ఉంచవలెను. పాపపరిహార జలముగా ఇశ్రాయేలీయుల సమాజమునకు
దాని భద్రము చేయవలెను; అది పాపపరిహారార్థబలి. 10 ఆ పెయ్యయొక్క భస్మమును పోగుచేసినవాడు తన బట్టలు ఉదుకుకొని
సాయంకాలము వరకు అపవిత్రుడై యుండను. ఇది ఇశ్రాయేలీయులకును వారిలో నివసించు పరదేశులకును నిత్యమైన కట్టడ.

**Numbers 19** **: *The ashes of a heifer.*** 19:1 And the LORD spake unto Moses and unto Aaron, saying, 19:2 This *is* the ordinance of the law which the LORD hath commanded, saying, Speak unto the children of Israel, that they bring thee a red heifer without spot, wherein *is* no blemish, *and* upon which never came yoke: 19:3 And ye shall give her unto Eleazar the priest, that he may bring her forth without the camp, and *one* shall slay her before his face: 19:4 And Eleazar the priest shall take of her blood with his finger, and sprinkle of her blood directly before the tabernacle of the congregation seven times: 19:5 And *one* shall burn the heifer in his sight; her skin, and her flesh, and her blood, with her dung, shall he burn: 19:6 And the priest shall take cedar wood, and hyssop, and scarlet, and cast *it* into the midst of the burning of the heifer. 19:7 Then the priest shall wash his clothes, and he shall bathe his flesh in water, and afterward he shall come into the camp, and the priest shall be unclean until the even. 19:8 And he that burneth her shall wash his clothes in water, and bathe his flesh in water, and shall be unclean until the even. 19:9 And a man *that is* clean shall gather up the ashes of the heifer, and lay *them* up without the camp in a clean place, and it shall be kept for the congregation of the children of Israel for a water of separation: it *is* a purification for sin. 19:10 And he that gathereth the ashes of the heifer shall wash his clothes, and be unclean until the even: and it shall be unto the children of Israel, and unto the stranger that sojourneth among them, for a statute for ever.

## అపవిత్రుడు పాపశుద్ధి చేసికొనుట

11 ఏ నరశవమునైనను ముట్టినవాడు ఏడు దినములు అపవిత్రుడై యుండును. 12 అతడు మూడవ దినమున ఆ జలముతో
పాపశుద్ధి చేసికొని యేడవదినమున పవిత్రుడగును. అయితే వాడు మూడవ దినమున పాపశుద్ధి చేసికొనని యెడల ఏడవ దినమున
పవిత్రుడు కాడు. 13 నరశవమును ముట్టినవాడు అట్లు పాపశుద్ధి చేసికొనని యెడల వాడు యెహోవా మందిరమును అపవిత్రపరచు
వాడగును. ఆ మనుష్యుడు ఇశ్రాయేలీయులలో నుండి కొట్టివేయబడును. పాపపరిహార జలము వానిమీద ప్రోక్షింపబడలేదు గనుక వాడు
అపవిత్రుడు, వాని అపవిత్రత యింక వానికుండును. 14 ఒకడు ఒక గుడారములో చచ్చినయెడల దానిగూర్చిన విధి యిది. ఆ
గుడారములో ప్రవేశించు ప్రతివాడును ఆ గుడారములో నున్నది యావత్తును ఏడుదినములు అపవిత్రముగా నుండును. 15 మూత
వేయబడక తెరచియున్న ప్రతిపాత్రయు అపవిత్రమగును. 16 బయట పొలములో ఖడ్గముతో నరకబడినవానినైనను, శవమునైనను
మనుష్యుని యెముకనైనను సమాధినైనను ముట్టువాడు ఏడు దినములు అపవిత్రుడై యుండును. 17 అపవిత్రుని కొరకు వారు పాపపరి
హారార్థమైన హోమభస్మములోనిది కొంచెము తీసికొనవలెను; పాత్రలో వేయబడిన ఆ భస్మము మీద ఒకడు పారు నీళ్లు పోయవలెను.
18 తరువాత పవిత్రుడైన యొకడు హిస్సోపు తీసికొని ఆ నీళ్లలో ముంచి, ఆ గుడారముమీదను దానిలోని సమస్తమైన ఉపకరణముల
మీదను దానిలోని సమస్తమైన ఉపకరణములమీదను అక్కడనున్న మనుష్యులమీదను, ఎముకనేగాని నరకబడినవానినేగాని శవము
నేగాని సమాధినేగాని ముట్టినవాని మీదను దానిని ప్రోక్షింపవలెను. 19 మూడవ దినమున ఏడవ దినమున పవిత్రుడు అపవిత్రుని
మీద దానిని ప్రోక్షింపవలెను. ఏడవ దినము వాడు పాపశుద్ధి చేసికొని తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలమున
పవిత్రుడగును. 20 అపవిత్రుడు పాపశుద్ధి చేసికొనని యెడల అట్టి మనుష్యుడు సమాజములోనుండి కొట్టివేయబడును; వాడు యెహోవా

పరిశుద్ధస్థలమును అపవిత్ర పరచెను; పాపపరిహార జలము వానిమీద ప్రోక్షింపబడలేదు; అవు అపవిత్రుడు. 21 వారికి నిత్యమైన కట్టడ
ఏదనగా, పాపపరిహార జలమును ప్రోక్షించువాడు తనబట్టలు ఉదుకుకొనవలెను; పాపపపరిహార జలమును ముట్టువాడు సాయంకాలము
వరకు అపవిత్రుడై యుండను; అపవిత్రుడు ముట్టునది యావత్తును అపవిత్రము. 22 దాని ముట్ట మనుష్యులందరు సాయంకాలము
వరకు అపవిత్రులైయుందురు.

***Used to purify the unclean.*** 19:11 He that toucheth the dead body of any man shall be unclean seven days. 19:12 He shall purify himself with it on the third day, and on the seventh day he shall be clean: but if he purify not himself the third day, then the seventh day he shall not be clean. 19:13 Whosoever toucheth the dead body of any man that is dead, and purifieth not himself, defileth the tabernacle of the LORD; and that soul shall be cut off from Israel: because the water of separation was not sprinkled upon him, he shall be unclean; his uncleanness *is* yet upon him. 19:14 This *is* the law, when a man dieth in a tent: all that come into the tent, and all that *is* in the tent, shall be unclean seven days. 19:15 And every open vessel, which hath no covering bound upon it, *is* unclean. 19:16 And whosoever toucheth one that is slain with a sword in the open fields, or a dead body, or a bone of a man, or a grave, shall be unclean seven days. 19:17 And for an unclean *person* they shall take of the ashes of the burnt heifer of purification for sin, and running water shall be put thereto in a vessel: 19:18 And a clean person shall take hyssop, and dip *it* in the water, and sprinkle *it* upon the tent, and upon all the vessels, and upon the persons that were there, and upon him that touched a bone, or one slain, or one dead, or a grave: 19:19 And the clean *person* shall sprinkle upon the unclean on the third day, and on the seventh day: and on the seventh day he shall purify himself, and wash his clothes, and bathe himself in water, and shall be clean at even. 19:20 But the man that shall be unclean, and shall not purify himself, that soul shall be cut off from among the congregation, because he hath defiled the sanctuary of the LORD: the water of separation hath not been sprinkled upon him; he *is* unclean. 19:21 And it shall be a perpetual statute unto them, that he that sprinkleth the water of separation shall wash his clothes; and he that toucheth the water of separation shall be unclean until even. 19:22 And whatsoever the unclean *person* toucheth shall be unclean; and the soul that toucheth *it* shall be unclean until even.